విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524

# మెదక్ టుడే

తెలుగు దినపత్రిక MEDAK TODAY

బుధవారం, నవంబర్ 13 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 38



● ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్.. ● నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే:సీఎం రేవంత్‌రెడ్డి

## గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు

**దిల్లీ: నవంబర్ 12:** దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ-రేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ దిల్లీ వచ్చారని అన్నారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ దిల్లీ వచ్చారన్నారు. అవినీతి పార్టీ భాజపాను అంతం చేస్తామన్న కేటీఆర్.. ఇప్పుడు ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని సీఎం ప్రశ్నించారు. భాజపా-భారాస చీకటి బంధం బయటపడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. **ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్..** "అమృత్ టెండర్లపై భారాస చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. భారాస హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి" అని రేవంత్ రెడ్డి అన్నారు. **నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే..** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. దాడులు చేసిన వారిని.. చేయించిన వారిని.. ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు భారాస హయాంలో జరిగితే సమర్థిస్తారా? అధికారులపై దాడులను భారాస ఎందుకు ఖండించదు? అని ప్రశ్నించారు. పైగా దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారని, దాడులను ప్రోత్సహించేందుకే పరామర్శలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటే.. భాజపాకి సహకరించినట్లు కాదా? అని సీఎం ప్రశ్నించారు.



● యువత ఈ సవాల్‌ను స్వీకరించాలి ● కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

**హైదరాబాద్,నవంబర్12:** పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషి చేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ పాల్గొన్నారు.

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ




## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

● అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు ● కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు ● త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్ ● రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి ● రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా



**న్యూఢిల్లీ, నవంబర్ 12:** తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార

వివరాలు 2లో

## బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

- దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి
- కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
- రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు



**హైదరాబాద్,నవంబర్12:** ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగ మోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగఎ ాని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమ యంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా

వివరాలు 2లో

## రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

- పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి




## విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా రోబోటిక్, కంప్యూటర్, సైన్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఉపయోగించుకోవాలి







## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు

### వాకింగ్ చేస్తుండగా
## న్యాయవాదిపై దాడి

**హైదరాబాద్, నవంబర్ 12:** ఖైరతాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన న్యాయవాదిపై ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడు. మొబైల్ లాక్కొని పారిపోయాడు. వివరాల్లో వెళ్తే.. న్యాయవాది కల్యాణ్ ఎప్పటిలాగే మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా గుర్తు తెలియని దుండ గులు అతడిపై కత్తితో దాడి చేశారు. సెల్‌ఫోన్ లాక్కున్నారు. వారి నుంచి రక్షించుకునే క్రమంలో కల్యాణ్ చేతికి గాయమైంది. చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానాలో జాయిన్ అయ్యారు. కల్యాణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మూడు బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, దాడికి పాల్పడింది. సెల్‌ఫోన్స్ దొంగలించే ముఠా అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

## పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



**హైదరాబాద్,నవంబర్12:** ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో వాదనలు పూర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన కేసుపై డివిజన్ బెంచ్ ముందు వాదనలు ముగిసాయి. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. మంగళ వారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరుపు న్యాయవాది తన వాదనలను కొనసాగించారు. పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయా ల్సిందిగా తన వాదనలను వినిపించారు. దీంతో ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. విచారణ ముగి స్తున్నట్లు ప్రకటించిన సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.


## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 12:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుటల్లో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీని ముట్టడించిన బీఆర్ఎస్వీ నాయకులు..

**నిర్మల్ :నవంబర్ 12:** ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్యపై కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాసర ట్రిపుల్ ఐటీ మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్వీ నాయకులు నిరసన చేపట్టారు. విద్యార్థుల సమస్యలను



వెంటనే తీర్చాలని, వీటిపై అధికారులతో మాట్లాడాలని, లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ (18) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది.

# విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా రోబోటిక్, కంప్యూటర్, సైన్స్, ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఉపయోగించుకోవాలి

- హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాలకు కోటెక్ మహేంద్ర సహకారంతో 25 లక్షలతో ఆడిటోరియం
- విద్యార్థులు చదువులతో పాటు సాంకేతిక రంగాలు, క్రీడలు , సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండాలి
- సిద్దిపేట జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో హుస్నాబాద్ నియోజకవర్గ మండలాల్లోనీ ప్రభుత్వ పాఠశాలలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలి
- 14 నుండి డిసెంబర్ వరకు హుస్నాబాద్ స్టేడియంలో ఉచిత యోగా క్లాస్‌లు: మంత్రి పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట:నవంబర్ 12:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర ,సాంకేతిక రంగాల్లో రాణించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలునిచ్చారు. హుస్నాబాద్ ప్రభుత్వ బాయ్స్ , గర్ల్స్ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్,ఇంగ్లీష్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ , పాఠశాల మొబైల్ యాప్ లను సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హుస్నాబాద్ ప్రభుత్వ బాయ్స్ అండ్ గర్ల్స్ పాఠశాలలో సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి చొరవతో రోబోటిక్ ల్యాబ్ సోహం అకాడమి , కంప్యూటర్ ల్యాబ్ నిర్మాన్ సంస్థ , సైన్స్ ల్యాబ్ ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే ల్యాబ్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు.రోబోటిక్ ల్యాబ్ లో మిని రోబో లు ,సెన్సార్ లతో తయారు చేసిన అధునాతన పరికరాలను మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు.సైన్స్ ల్యాబ్ లో పెరిస్కోప్ ,డిజిటల్ మైక్రో స్కోప్ , డ్రోన్ , టెలిస్కోప్ , న్యూటన్ క్రడల్ , మోటార్ డేయాన్స్టేషన్ ,మానవ శరీరంలో ఉండే అవయవాలు , హైడ్రో టర్బన్స్ తదితర 75 రకాల యాక్టివిటీస్ పరిశీలించారు.Nirman.org సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ , డిజిటల్ బోర్డ్స్, సీసీ కెమెరాలు మొత్తం 20 కంప్యూటర్ లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు కంప్యూటర్ లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు భాషా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కమ్యునికేషన్ స్కిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ఆటలు ఆడిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.హుస్నాబాద్ బాయ్స్ పాఠశాల నుండిజాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఆశ్వద్‌ను అభినందించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్ లో పెరుగుతున్న సాంకేతికత నేపథ్యంలో సైన్స్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మేము ఏ రంగంలో తక్కువ కాదనిచదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని స్కూల్ లలో సైన్స్ ,కంప్యూటర్ ,రోబోటిక్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.సిద్దిపేట లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఉంటుందని కంపిటిషన్ లో హుస్నాబాద్ నుండి ప్రతి స్కూల్ పాల్గొనాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రైజ్ లు అన్నీ హుస్నాబాద్ నియోజకవర్గ సిద్దిపేట జిల్లాలో ఉన్న 3 మండలాల స్కూల్ లు ముందుండాలని తెలిపారు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను మోటివేట్ చేయాలన్నారు. తల్లిదండ్రులు Zphs హుస్నాబాద్ పేరు మీద యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని పాఠశాల కార్యక్రమాలు తల్లిదండ్రులు తెలుసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాల కు కొటెక్ మహేంద్ర సంస్థ వారి సహకారంతో 25 లక్షల తో త్వరలోనే ఆడిటోరియం నిర్మిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్ లో మీకు కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత తనదని ,మంచిగా శ్రమ పడి సాంకేతిక విద్య నిరంతర అభ్యసనం , క్రీడలు ,సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుడాలని సూచించారు.14 వ తేది నుండి డిసెంబర్ వరకు ఉదయం ,సాయంత్రం స్టేడియంలో ఉచిత యోగ క్లాస్ లు ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ లను ఉపయోగించుకొని అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ కొత్తగా ప్రారంబించిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ ల్యాబ్ లను ఉపయోగించుకోని భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని సూచించారు.మొబైల్ యాప్ ద్వారా టీచర్స్ , పేరెంట్స్ విద్యరుల స్టడీస్ పై నేరుగా అబ్జర్వ్ చేయగలరని తెలిపారు. విద్యార్థులు నేర్చుకోవడం కమ్యునికేషన్ స్కిల్స్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అభివృద్ధి చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కౌన్సిలర్లు ,ఆర్డీవో , ఎంఈవో ,మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో , నిర్మన్ సంస్థ ప్రతినిధి ఉషకర్ , ఇన్ఫినిటీ వైద్య ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణా రెడ్డి , సోహం అకాడమి ప్రతినిధులు ,ఇతర ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.మేం ఢిల్లీకి వస్తే మీకె ందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతా నన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

## బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించు కోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

- పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి



**హైదరాబాద్,నవంబర్12:** రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# ఆర్థికసాయం అందజేత



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:**
పాపన్నపేట మండలం చిత్రియలా గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బైరి మాణయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.కాగా మంగళవారం మెదక్ జిల్లా రేషన్ డీలర్ల యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్,పాపన్నపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చేతుల మీదుగా బైరి లలిత కు రూ.50.000 చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మెదక్ జిల్లా,పాపన్నపేట మండల అధ్యక్షులు మాట్లాడారు.ఇక నుండి ప్రతి రేషన్ డీలర్ల కుటుంబాన్ని ఆదుకుంటామని,ఏ సమస్య వచ్చిన మేము ఖచ్చితంగా పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఇందులో భాగంగా పాపన్నపేట మండల డీలర్ల ఉపాధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య,రాజ్ కుమార్,దశరథ్,ఏసు,శంకరయ్య,సిద్దయ్య తో పాటు పలు గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ వద్ద బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్
## విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం






**ముథోల్,నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:** బాసర త్రిబుల్ ఐటీ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సోమవారం పీయూసీ 2వ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా ఆత్మహత్య పై పూర్తి విచారణ జరిపించి, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు ఆందోళన చేపట్టారు. క్యాంపస్కు చేరుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో క్యాంపస్ వద్ద తీవ్ర స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ్ మండల అధ్యక్షుడు రవి, ముథోల్ మండల అధ్యక్షుడు రావుల పోశెట్టి, లోకేశ్వరం మండల అధ్యక్షుడు ఈర్ల గణేష్, తాండూర్ మండల అధ్యక్షుడు గౌతం, సజన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో ఉద్యోగాలు

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:** జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో స్టెనో/టైపిస్ట్- 1,రికార్డు అసిస్టెంట్ -1, ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 13-11-2024 వ తేదీ నుంచి 23-11-2024 వ తేదీ వరకు దరఖాస్తును నేరుగా రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ కోర్టు సముదాయంలో అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్టెనో టైపిస్ట్ పోస్ట్ కు18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ ,ఎస్టీ,బి సి డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 12 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. గుర్తింపు పొందిన విద్యాలయం నుంచి డిగ్రీ కలిగి ఉండి, ఇంగ్లీష్ షాట్ హాండ్ లో 120 w.p.m స్పీడ్ లేదా ఇంగ్లీష్ హయ్యర్ గ్రేట్ టైపు రైటింగ్ లో 45 w.p.m స్పీడ్ కలిగిన వారు అర్హులన్నారు.రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని ,18 సంవత్సరాల వయసు నుంచి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, వయసు సలింపు పై విధంగా అర్హులవుతారు అన్నారు. వచ్చిన దరఖాస్తుల (స్క్రూటీని అనంతరం ఈనెల 30న హాల్ టికెట్లు అందజేస్తారని,7-12-2024 రోజున రాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారం తో పాటు ఓసి, బీసీ అభ్యర్థులు 800 రూపాయలతో డీడిని, ఎస్సీ ఎస్టీ కేటగిరి అభ్యర్థులు 400 రూపాయల డిడిని" ద సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్"
(the secretary district legal services authority Medak) పేరుమీద పంపాలన్నారు.
మరిన్ని వివరాల కోసం (https://medak.dcourts.gov.in) సంప్రదించాలన్నారు.

## ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే
### మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:**మెదక్ పట్టణంలో ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ కాలనీ వార్డ్ నెంబర్ 18లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును సంబంధిత తాసిల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి ఆర్డీవో పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు.ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు.ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత ఎన్యుమరేటర్లుతదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు -కలెక్టర్

**ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు చివరికి రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని తగ్గించడం లక్ష్యం , జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్..**





**(మెదక్ ప్రతినిధి)నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:** మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసు కోవడానికి సంబంధిత అధికారులు సమన్వయంగా పనిచే యాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత ఆర్ అండ్ బి, నేషనల్ హైవే పోలీస్ సంబంధిత అధికారులతో, రోడ్డు భద్రతకు సంబంధించి నెలవారీ సమీక్ష సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రత మెరుగుపరచడానికి మరియు రోడ్డు ప్రమాదాలలో మరణాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చర్యల్లో భాగంగాచర్యలు తీసుకోవాలన్నారు.అన్ని రోడ్స్.ఆర్ అండ్ బి నేషనల్ హైవే లలో మీద నైట్ విజన్ కెమెరాలు, బ్లింకర్స్, ఏర్పాటు చేసేందుకు నేషనల్ హైవే రీజినల్ అధికారికి ప్రతిపాదన పంపించాలని ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్ ను ఆదేశించారు.
రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటేటప్పుడు రోడ్డు బౌండరీ లో చెట్లు నాటకుండా పక్కకు నాటే విధంగా ప్రమాదాల నివారణ దృష్టిలో పెట్టుకుని సంబంధిత జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవోలకు పంచాయతీ సెక్రటరీలకు సర్క్యులర్ జారీ చేయాలని ఆదేశించారు. బోట్మాట్ పల్లి క్రాసింగ్ దగ్గర క్రాస్ బేరర్ కట్టడానికి ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని సంబంధిత అధికారులు ద్వారా తెలుసుకొని జాయింట్ సర్వే నిర్వహించి ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.
జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు చివరికి రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్, రోడ్డు భద్రతా వ్యవస్థల మెరుగుదల కోసం సమావేశం నిర్వహించామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ప్రతి రోడ్డుకు నోడల్ ఆఫీసర్ గా పోలీసు అధికారులు నియమించడం జరిగిందని ప్రమాదాల జరుగు స్థలాన్ని సందర్శించి ప్రమాదాల నివారణకు ఇంకా ఏమేమి చర్యలు తీసుకోవాలో దానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు.ఎన్ హెచ్- 44,ఎన్ హెచ్-161, ఎన్ హెచ్ 765డి, ఎన్ హెచ్ 765-డి జి ఈ రోడ్లకు సంబంధించి రోడ్డు భద్రత ప్రమాదాలపై సుదీర్ఘంగా చర్చించారు.
ఈకార్యక్రమంలో ఈ.ఈ ఆర్ అండ్ బి సర్దార్ సింగ్ ,డీఎస్పీ మెదక్, ప్రసన్న కుమార్ ,నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు సంబంధిత సీఐలు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు వద్దు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం మండల కేంద్రంలో
ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పర్యవేక్షణ
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**(మెదక్ ప్రతినిధి)నవంబర్,12, మెదక్ టుడే న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహలు అవసరం లేదని, ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచిం చారు.మంగళవారం,కొల్చారం మండల కేంద్రంలో కుటుంబ సర్వేను సంబంధిత మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించిన సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదుచేయాలనిసమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలని,తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధితఅధికారులు తదితరులుపాల్గొన్నారు.

# రైతులకు బిగ్ అలర్ట్, ఈ జాబితాలో పేరుంటే పీఎం కిసాన్ డబ్బులు రానట్లే!

**హైదరాబాద్ :**రైతులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ అలర్ట్ ఇచ్చింది. ఇది ఒక రకంగా చెప్పాలంటే పెద్ద షాక్ అని చెప్పొచ్చు. ఈసారి చాలా మంది రైతులకు పీఎం కిసాన్ నగదు అందదనే ప్రచారం జరుగుతోంది. ఆచూకీ లభించనివారి జాబితాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మీ పేరు ఆ జాబితాలో ఉంటే మీకు పీఎం కిసాన్ డబ్బులు రానట్లేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.దేశంలో రైతులకు అండగా ఉండేందుకు పెట్టుబడి సాయం కింది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకాన్ని అమలు చేస్తోన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా మూడు విడతలుగా రూ.6 వేలు నేరుగా డీబీటీ ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సారి రూ.2,000 చొప్పున పీఎం కిసాన్ నగదు జమ చేస్తారు.దేశంలో ఇప్పటికే చాలా మంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి రైతులకు 18 విడతల్లో నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. త్వరలో 19 విడత నగదు విడుదల కానుంది. అయితే ఈసారి చాలా మంది రైతులకు ఈ నగదు అందకపోవచ్చు. చాలా మంది రైతులు అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉంది. పథకం మార్గదర్శకాలు, విధానాలను రైతులు పాటించకపోవడమే దీనికి కారణమని ప్రభుత్వం చెబుతోంది.ఈ పథకానికి అర్హులు కావాలంటే, రైతులు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డును అనుసంధానం చేయడం తప్పనిసరి. కాబట్టి, మీ సమీపంలోని బ్యాంకును సందర్శించి, ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ఈ పథకం




ప్రయోజనాలను పొందాలంటే, ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయాలి. ఈ పథకం నకిలీ లబ్ధిదారులను ఏరివేతకు ఈ ప్రక్రియను తప్పనిసరి చేసింది. మీరు ఇప్పటి వరకు ఈ-కేవైసీ చేయకుంటే, వెంటనే చేసుకోండి. అదనంగా, భూమి హక్కులకు సంబంధించిన పత్రాలను స్థానిక రెవెన్యూ కార్యాలయాల్లో దాఖలు చేయాలి. రైతులు తమ సమచారాన్ని పీఎం కిసాన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేసుకోవాలి.2019 ఫిబ్రవరి 1 వరకు భూమి పేరు మీద ఉన్న వారు మాత్రమే పీఎం కిసాన్ పథకానికి అర్హులు. ఐదేళ్లుగా అమల్లో ఉన్న ఈ నిబంధనల వల్ల అర్హులైన రైతులు నష్టపోతున్నారు. 2019 ఫిబ్రవరి తరువాత ఎవరైనా భూమి కొనుగోలు చేస్తే వారికి కూడా ఈ పథకం వర్తించటం లేదు. భూమి యజమాని చనిపోతే, భూమి ఆయన వారుస్నలకు చేరుతుంది. వారి పేరు మీద నమోదైతే, పీఎం కిసాన్ వర్తించాలి. కానీ ఈ విధంగా నమోదు చేసుకున్న వారికి ఈ పథకం వర్తించటం లేదు. దీంతో చాలా మంది రైతులు ఈ పథకానికి దూరం అవుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విధించిన ఐదేళ్ల గడువు ముగిసింది. అయినప్పటికీ పాత నిబంధనలనే కొనసాగించడం వల్ల అర్హులైన రైతులు ఈ పథకానికి దూరంగా ఉన్నారు.ఏపీ, తెలంగాణల్లో లబ్ధిదారులు తొలగింపుఆంధ్రప్రదేశ్‌లో 2020-21లో 49,46,026 మంది లబ్ధిదారులు ఉండగా, 2021-22కి 46,19,470 మందికి తగ్గారు. 2022-23లో 35,81,204 మందికి తగ్గారు. 2023-24లో 31,70,257 మందికి తగ్గారు. 2024-25 (2024 జూలై 22) నాటికి ఏపీలో లబ్ధిదారుల సంఖ్య 30,80,090 మందికి తగ్గారు. అంటే దాదాపు ఇప్పటి వరకు 19 లక్షల మంది రైతులు ఈ పథకం నుంచి తొలగించబడ్డారు. తెలంగాణలో 2020-21లో 36,37,112 మంది లబ్ధిదారులు ఉండగా, 2021-22కి 36,53,195 మందికి పెరిగారు. 2022-23లో 47,83,989 మంది ఉండగా, 2023-24లో 44,88,790 మందికి తగ్గారు. 2024-25 (2024 జూలై 22) నాటికి తెలంగాణలో 41,28,288 మంది ఉన్నారు.
దేశంలో లబ్ధిదారులు తొలగింపు2021-22లో 10,79,92, 336 మంది రైతులు పీఎం కిసాన్‌లో లబ్ధిదారులుగా ఉండగా, వారికి రూ.67,147.36 కోట్లు ఇచ్చారు. 2022-23లో లబ్ధిదారుల సంఖ్య 10,74,35,548కి తగ్గగా, వారికి ఇచ్చే మొత్తం కూడా రూ.58,303.25 కోట్లు తగ్గింది. అంటే ఏడాదిలో లబ్ధిదారుల సంఖ్య 5,56,788 కట్ చేశారు. అలాగే పీఎం కిసాన్ మొత్తం కూడా రూ.8,844.11 కోట్లు కోత విధించింది. 2023-24లో లబ్ధిదారుల సంఖ్య 9,90,30 ,164కి తగ్గింది. అంటే ఏడాదిలో లబ్ధిదారుల సంఖ్య 84,05, 384 కట్ చేశారు. 2024-25 (2024 జులై 22)లో లబ్ధిదారుల సంఖ్య 9,25,71,834కి తగ్గింది.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది మోహన్




రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇరు వైపులా రిజర్వు చేసింది.

# హైదరాబాద్ బీడీఎల్ లో 150 అప్రెంటిస్ పోస్టులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ కంచన్ బాగ్ లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బీడీఎల్)లో 150 అప్రెంటిస్ షిప్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25వ తేదీ లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏడాది పాటు అప్రెంటిస్ షిప్ శిక్షణ ఇస్తారు. విద్యార్హతల్లో సాధించిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు ఆన్‌లైన్ నవంబర్ 25లోపు దరఖాస్తు చేసుకోవాలి. అప్లికేషన్ హార్డ్ కాపీని డిసెంబర్ 06 లోపు కంచన్ బాగ్ బీడీఎల్ కు పంపాల్సి ఉంటుంది.ఎంపిక విధానంఅప్రెంటిస్ చట్టం 1961 ప్రకారం మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. వివిధ ట్రేడ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితా విడిగా పరిశీలించి, మార్కుల ఆధారంగా ప్రతి ట్రేడ్‌కు సాధారణ మెరిట్ జాబితా తయారు చేస్తారు. అవసరమైన అర్హత ప్రకారం అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 10వఉత్తీర్ణత, ఐటీఐ మార్కులకు వెయిటేజీ ఇస్తారు.ముఖ్యమైన లింక్ లుబీడీఎల్ వెబ్ సైట్ లింక్అప్రెంటిస్ షిప్ నమోదు లింగ్బీడీఎల్ అప్రెంటిస్




నోటిఫికేషన్ తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లో ఉద్యోగాలుతెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ నుంచి ఉద్యోగ ప్రకటన వెలువడింది. ఇందులో భాగంగా కోఆపరేటివ్ ఇంటెర్న్ ను భర్తీ చేస్తారు. మొత్తం 10 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లో కేవలం ఒక ఖాళీ ఉండగామరో 9 పోస్టులు డిస్ట్రిక్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకుల్లో ఉన్నాయి. అర్హత గల అభ్యర్థులు నవంబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్ లో తెలిపారు. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని ఆఫ్ లైన్ లో సబ్మిట్ చేయాలని వివరించారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫామ్ ను హైదరాబాద్ లోని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్, ట్రూప్ బజార్ బ్రాంచ్ ఆఫీస్,హైదరాబాద్ – 500001 లో సమర్పించాలి. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, మహబూబ్ నగర్, నల్గొండ, నిజామాబాదు, వరంగల్ జిల్లాల్లో పని చేయాల్సి ఉంటుంది.
ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు ఎంబీఏ (మార్కెటింగ్/ కోఆపరేటివ్/ అగ్రి బిజినెస్/ రూరల్ డెవలప్‌మెంట్) లేదా పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తిస్థాయి నోటిఫికేషన్ లో వివరాలను చూడొచ్చు. అకడమిక్ మార్కుల ఆధారంగా షార్ట్ లిస్ట్ చేస్తారు. ఎంపికైన వారికి మెయిల్ ద్వారా సమాచారం అందిస్తారు.

# టీజీపీఎస్సీకి చైర్మన్‌ను నియమించేందుకు నోటిఫికేషన్..




**హైదరాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవికి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుత ఛైర్మన్ మహేందర్‌రెడ్డి పదవీకాలం వచ్చేనెల 3తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో మహేందర్ రెడ్డి స్థానంలో మరొకరిని నియమించేందుకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు ఫాం, అర్హతలు, ఇతర వివరాలువెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.ఛైర్మన్ పదవి కోసం పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 20వతేదీ సాయంత్రం 5 గంటల్లోగా పంపించాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం నియమించిన స్క్రీనింగ్ కమిటీ.. ఈ దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేస్తుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.సగం ఖాళీ..ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేసే టీజీపీఎస్సీ త్వరలోనే సగం ఖాళీకానుంది. కమిషన్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డికి 62 ఏళ్లు వస్తాయి. ఆ పదవి నుంచి రిటైర్మెంట్ పొందనున్నారు. ఆ తర్వాత మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే కమి షన్ సభ్యురాలు అనితారాజేంద్ర, ఆ తర్వాత రామ్మోహన్‌రావు వరుసగా పద వీవిరమణ పొం దనున్నారు. దీంతో టీజీపీఎస్సీ సగానికి పైగా ఖాళీకానుంది.టీజీపీఎస్సీకి కొత్తగా 142 పోస్టులను క్రియేట్ చేస్తూ.. ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసింది. వీటిలో 73 పోస్టులను కొత్తగా రిక్రూట్ చేయనుండగా.. 58 పోస్టులను ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై ఫిల్ చేయనున్నారు. మిగతా 11 పోస్టులను పదోన్నతులిచ్చి నింపుతారని తెలుస్తోంది.డిప్యుటేషన్‌పై పోస్టులు ఇవే..అడిషనల్ సెక్రటరీ –1, డిప్యూటీ సెక్రటరీ –3, అసిస్టెంట్ సెక్రటరీ –2, సెక్షన్ ఆఫీసర్ –4, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ 5, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు –1, చీఫ్ అనలెటిక్ ఆఫీసర్ –1, అ నలెటికల్ ఆఫీసర్ –2, డిప్యూటీ అనలెటికల్ ఆఫీసర్ –4, అసిస్టెంట్ అనలెటికల్ ఆఫీసర్ –8, లా ఆఫీసర్ –1, ప్రొఫెసర్ –3, అసోసియేట్ ప్రొఫెసర్ –1, అసిస్టెంట్ ప్రొఫెసర్ –5, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ,ప్రోగ్రామర్ –4, స్టాటిస్టికల్ ఆఫీసర్ –4, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ –2.

# తెలుగు రాష్ట్రాల్లో అల్పపీడనం వర్షాలు, మూడు రోజులు కుండపోతే- వరి కోతలు వద్దని సూచన

**హైదరాబాద్ :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఆవర్తనం ఎఫెక్ట్ తో ఏపీ, తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు, నాలుగు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రాలు ప్రకటించాయి. ఏపీలోని పలు జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వాతావరణం మబ్బులు పట్టి, మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. సముద్ర తీర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతున్నాయి. అలాగే చలిగాలి తీవ్రత సైతం పెరిగింది. రానున్న మూడు రోజులు రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.అల్పపీడనం వర్షాలుఅల్పపీడనం నైరుతి బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, సరిహద్దులోని దక్షిణ ఏపీలోని తీర ప్రాంతంలో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 కి.మీల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. నేడు, రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని తెలిపింది. నంద్యాల, నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు,



తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కోతల సమయం కావడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని కోరుతున్నారు.
నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మంగళవారం తెల్లవారుజాము నుంచి వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి నగరం, శ్రీకాళహస్తి, గూడూరు వంటి ప్రాంతాల్లో ఇవాళ సాయంత్రం వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.
తెలంగాణలో వర్షాలుఅల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు వర్ష సూచన చేసింది ఐఎండీ. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇతర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశం ఉన్నట్లు తెలిపింది. తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మెదక్ జిల్లాలో 15 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. నగరాన్ని ఉదయం పూట పొగమంచు కప్పేస్తుంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా రికార్డు అవుతుంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 21 డిగ్రీలుగా తెలిపారు.

# షాకింగ్ ఘటన- గుడిలో ప్రదక్షిణలు చేస్తూ గుండెపోటుతో యువకుడు మృతి



**హైదరాబాద్ :** కరోనా మహమ్మారి తర్వాత సడెన్ హార్ట్ స్ట్రోక్స్ అధికమ య్యాయని వైద్యులు చెబుతున్నారు. కోవిడ్ దుష్పరిణామాలు, కరోనా వ్యాక్సిన్ ప్రభావంతో గుండె సంబంధిత వ్యాధులు పెరిగాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కారణాలు ఏమైన ప్పటికీ ఇటీవల కాలంలో గుండెపోటు మరణాల సంఖ్య పెరి గింది. హైదరాబాద్ లోని ఓ ఆలయంలో ప్రదక్షిణాలు చేస్తూ ఓ యువకుడు గుండెపోటుతో మరణించాడు.ప్రదక్షిణలు చేస్తూ యువకుడు మృతిఆలయంలో ప్రదక్షిణలు చేస్తూ గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాద సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలానికి చెందిన కె.విష్ణువర్ధన్ (31) అనే యువకుడు... కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నిన్న(సోమవారం) ఉదయం... తన హాస్టల్ సమీపంలోని వీరాంజనేయస్వామి ఆలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేశాడు. ప్రదక్షిణలు చేస్తున్న సమయంలో యువకుడు గుండెపోటుకు గురయా ్యరు.యు వకుడు ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు సీసీకెమె రాల్లో రికార్డు అయ్యింది. ప్రదక్షిణ అనంతరం నీళ్లు తాగేందుకు వాటర్ ఫిల్టర్ వద్దకు వచ్చిన విష్ణువర్ధన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించినా ఫలితంలేకపోయింది. విష్ణువర్ధన్ ఇటీవల వైరల్ ఫీవర్ తో బాధపడినట్లు తెలుస్తోంది. పోలీసులు యువకుడి మృతదేహానికి పోస్టుమార్టమ్ పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదు : తమ్మినేని వీరభద్రం




**వరంగల్ :** సమగ్ర ఇంటింటి సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన కోసమే సర్వే చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని, మైనార్టీ నాయకులను అణిచివే స్తున్నదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదన్నారు.
ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎప్పుడో అమలు చేస్తారో కాంగ్రెస్ పార్టీకే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా, రూ. రెండు లక్షల రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఏ మంత్రి ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చి 11 నెలలైనా ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తమ్మినేని అన్నారు.

# ఈనెల 18న తిరుపతిలో కార్తీక దీపోత్సవం



**తిరుపతి :** పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈనెల 15న తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా సాయంత్రం 6 నుండి 8 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామిని గరుడ వాహనంపై మాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

# పత్తి కొనుగోలుకు సీసీఐ కండిషన్స్.. టార్గెట్ అయిపోయిందంటూ గేటుకు తాళం




**మర్రిగూడ :** పత్తి పంటను ఎటాంటి టార్గెట్ లేకుండా సీసీఐ అధికారులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని పత్తి రైతులు మంగళవారం సాయంత్రం యరగండ్లపల్లిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి కాటన్ మిల్లు దగ్గర రాస్తారోకో చేశారు.
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరసగా మూడు రోజుల నుంచి పత్తి కొనుగోళ్లు జరగలేదని, తిండి తిప్పలు లేకుండా సీసీఐ కేంద్రం వద్ద పడిగాపులు గాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి వరకు తేమశాతం పేరుతో అధికారులు పత్తిని కొనకుండా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఇప్పుడేమో రోజుకు 1200 నుంచి 1500 క్వింటాళ్ల వరకే కొంటామని చెప్పి టార్గెట్ అయిపోయిందంటూ గేటుకు తాళం వేస్తున్నారని వాపోయారు. పత్తిని తీసుకొచ్చిన వాహనాలకు వెయిటింగ్ ఛార్జీ పడటమే కాకుండా తేమశాతం కూడా పెరిగి తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు.సీసీఐ అధికారులు నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. వందల మంది రైతులు రాస్తారోకో చేయడంతో వాహనాలు భారీగా నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు.

# బీజేపీని గద్దె దించితేనే యువతకు ఉద్యోగాలు : అఖిలేష్ యాదవ్



**హైదరాబాద్ :** మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీగద్దె దిం చితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తా యని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమా జ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. వివిద ఉద్యోగాలకు వేర్వేరుగా పరీక్షలు నిర్వహించాలన్న యూపీ పీఎస్సీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అభ్యర్థులు ప్రయాగ్‌రాజ్‌లోని యూపీపీఎస్సీ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగారు. అఖిలేష్ యాదవ్ ఎక్స్ వేదికగా వారికి మద్దతుగా ప్రకటించారు.అన్యాయంగా బుల్డోజర్‌ను ప్రయోగించే బీజేపీ మెరుగైన పాలన అందించి ఉంటే విద్యార్థుల ఆగ్రహానికి భయపడి ఇళ్లలో దాక్కునే అవసరం వచ్చేది కాదని అఖిలేష్ వ్యాఖ్యానించారు. సంవత్సరాలుగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని, బీజేపీ ప్రభుత్వ తీరుతో విద్యార్థులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన అసమర్థ ప్రభుత్వం ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి ఉండటానికి వీల్లేదని అన్నారు. ఉద్యోగాల కల్పన అనేది వారి అజెండాలో లేదని చెప్పారు.విద్యావంతులు, ఉద్యోగాలు చేసే మధ్యతరగతి ప్రజలు ఇకపై బీజేపీ భావోద్వేగాలకు లొంగిపోరని అన్నారు. ఒకప్పుడు వాట్సాప్ గ్రూపుల్లో బీజేపీ తప్పుడు ప్రచారానికి బలైన వారి తల్లిదండ్రులు.. ఇప్పుడు బీజేపీ అసలు రంగును తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. బీజేపీ విభజన రాజకీయాలు, మత రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీకి మానసిక బానిసలుగా మారేందుకు ఇప్పుడు ఎవరూ సిద్ధంగా లేరని అన్నారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీ డియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియను పొడిగించారు. నిన్నటి వరకు చివరి గడువు ఉండగా దీనిని ఈనెల 21వ తేదీవరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కృతిక శుక్లా ప్రకటన జారీ చేశారు.డిసెంబర్ 5వ తేదీ వరకు రూ.100 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. మొదటి , రెండో ఏడాది చదివే విద్యార్థులు జనరల్ థియరీ సబ్జెక్టులకు రూ. 600, సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలకు రూ. 275, బ్రిడ్జి కోర్సు సబ్జెక్టులకు రూ. 165 చొప్పున ఫీజు చెల్లించాలని సూచించారు.

Printed, Published and Owned by CHILVERA SHIVAKUMAR and Printed JWAALA PRINTERS. H.NO.- 10-15/1/A, KAMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT- MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll. 9948265095.9494117870.. .
Editor: CHILVERA SHIVAKUMAR . **RNI NO,TELTEL/2023/88524** Gmail. medaktoday89@gmail.com Cell: 9948265095